# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

బుధవారం | 2 | ఏప్రిల్ | 2025 | పేజీలు: 4


# దాబాలలో మద్యపానం నిషేధం

**మద్యం వద్దు ఆహారమే ముద్దు**

**దాబాలలో సిట్టింగ్ బెట్టింగులకు కఠిన చర్యలు**

**మద్యం సేవించి వాహనాలు నడపరాదు**

**మద్యం ప్రమాదాలకు కారణం**

**పలు దాబాలలో బోథ్ పోలీసుల తనిఖీలు**

**బోథ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎల్ ప్రవీణ్**






**బోథ్, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల వ్యాప్తంగా రోడ్డు ప్రక్కన ఉన్న పలు డాబాలలో మంగళవారం బోథ్ ఎస్సై ఎల్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ దాబాలలో మద్యం అమ్మకాలకు చోటు లేదని పేర్కొన్నారు. ముఖ్యంగా మద్యం అమ్మకాలు డాబా హొటలలో ఎక్కడ కూడా అమ్మకాలు జరపరాదని అమ్మినట్లయితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే సిట్టింగ్లతో బెట్టింగ్ లుగా మారే అవకాశం ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా మద్యం సేవించడంతో వాహన ప్రమాదాలకు కారకులవుతున్నారని సామాజిక బాధ్యతగా డాబా యజమానులుసహకరిస్తూ మద్యానికి అసలే చోటు లేకుండా మీ వంతుగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జిల్లాలో ఆర్భాటంగా ప్రారంభమైన

# సన్నబియ్యం పంపిణీ

**ఊరూరా సన్న బియ్యం సంబురాలు**

**చౌక ధర దుకాణాలకు**

**ఎగబడ్డ పేదలు**

**తహసిల్దారులు, ఎమ్మెల్యేలు సన్న బియ్యం పంపిణీ శ్రీకారం**

**సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 1 (ప్రజా జ్యోతి)** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మంగళవారం సన్న బియ్యం పంపిణీ ఆర్భాటంగా ప్రారంభ మైంది. చౌక ధర దుకాణాల ద్వారా గ్రామ గ్రామాన మంగ ళవారం సన్న బియ్యం పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ గత ఎ న్నికల ముందు ఇచ్చిన వాగ్దా నం మేరకు అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలస్యంగానైనా

..మిగతా 2లో



## ఆరోగ్య పాఠశాల బృందానికి

# సన్మానం

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 1 (ప్రజా జ్యోతి)** మన ఆదిలాబాద్ జిల్లాలో కలె క్టర్ రాజర్షి షా వైవిధ్య ఆలోచ న రూపమైన ఆరోగ్య పాఠశా ల ప్రత్యేక కార్యక్రమానికి ప్రతి ష్టాత్మకమైన జాతీయ స్థాయి స్కోచ్ అవార్డ్ దక్కింది. ఈ సం దర్భంలో ఆనందాన్ని వ్యక్తపరు స్తూ ఆరోగ్య పాఠశాల కార్యక్ర మానికి అవార్డు వచ్చేలా పని చేసిన డి ఈ ఓ ప్రణీత,ఆరోగ్య పాఠశాల జిల్లా సంధాన కర్త అ జయ్, జిల్లా వైద్యాధికారి నరేం ద్ర రాథోడ్, డాక్టర్ వంశీ, డాక్టర్ శ్రీధర్ , అదేవిధంగా మిల్కా జి ల్లా సంక్షేమ అధికారి అంతే కా కుండా రిసోర్స్ పర్సన్ గా పని చేసిన ఉపాధ్యాయులు, ప్రధా నోపాధ్యాయులు శ్రీ పోరెడ్డి అశోక్, ప్రత్యూష, సత్యనారా యణ, పోచ రెడ్డి, సిల్వేరి రాములు, వేణు, ప్రతాప్, రాహుల్ రాథోడ్ లకు కలెక్టర్ సన్మానం చేశారు. ఇంతే ఉ త్సాహంతో ఆరోగ్య పాఠశాల కార్యక్రమాన్ని 2025 26 విద్యా సంవత్సరంలో జూలై మాసం నుండి డిసెంబర్ వరకు కూడా కొనసాగించాలని కలెక్టర్ సూ చించారు. దానికై తగు చర్యలు చేపట్టాల్సిందిగా అందరినీ కోరారు.

## విద్యాశాఖ అధికారిణి ప్రణీత

# ఘనంగా పదవీ విరమణ

**శుభాకాంక్షలు, ఆత్మీయ వీడ్కోలు పలికిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, జిల్లా అధికారు లు**



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 1 (ప్రజా జ్యోతి)** తాజాగా గత 31 న పదవీ విర మణ పొందిన జిల్లా విద్యాశా ఖ అధికారిణి ప్రణీత కు ఆత్మీ య సన్మాన కార్యక్రమం మంగ ళవారం కెసిబి గార్డెన్ లో ఘ ణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మాన సభ లో అడిషనల్ కలెక్టర్ శ్యామ లాదేవి , ఆర్డీఓ వినోద్ కుమా ర్, నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు , జనగా మ జిల్లా విద్యా శాఖాధికారి ఏడి దర్శనం భోజన్న, మాజీ బోథ్ శాసన సభ్యులు రాథోడ్ బాపురావు , జిల్లా అధికారులు ఎస్సీ సంక్షేమ

..మిగతా 2లో



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణి

**నార్నూర్ ఏప్రిల్ 01(ప్రజా జ్యోతి )** ప్రభుత్వం పరంగా బాధిత కుటుంబాలకు అందజేసే సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అయినటువంటి నార్నూర్ మండలంలోని రాజుల గూడ గ్రామానికి చెందిన కిషన్ ఆడేకు 50,000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు లికాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు లోఖండే దేవ్ అందజేశారు.కార్యక్రమంలో లిసర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ లి కార్యక్రమంలో జేఏసీ మాజీ చైర్మన్ రాథోడ్ ఉత్తమ్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ దాదేఅలీ, బిరుజులాల్,%జుఖంఎ% ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ఆడే, దళితరత్న అవార్డు గ్రహీత నర్సింగ్ మోరే, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాథోడ్ దత్తారాం, యశ్వంతరావు చవాన్,బిజెపి మండల అధ్యక్షుడు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## పదవి విరమణ పొందిన అధికారిణికి సన్మానం

**బోథ్, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి)** అదిలాబాద్ జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఇటీవల పదవి విరమణ పొందిన జిల్లా విద్యాశాఖ అధికారిణి ప్రణీత ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సమగ్ర ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ జిల్లా డీఈఓ గా పనిచేసిన కాలంలో తన వంతుగా విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని తెలిపారు. ముఖ్యంగా సమన్వయంతో అందరినీ కలుపుకొని ముందుకు సాగారని పేర్కొన్నారు. అలాగే విశ్రాంత జీవితం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ షాపులో సన్న బియ్యం ప్రారంభించిన బాసర మండల తహసిల్దార్ పవన్ చంద్ర మాజీ సర్పంచ్ లక్ష్మణరావు

**బాసర ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి)** బాసర మండల కేంద్రంలోని రెండు రేషన్ షాపులలో బాసర తహసిల్దార్ పవన్ చంద్ర బాసర మాజీ సర్పంచ్ లక్ష్మణరావు రేషన్ షాపులో సన్నబియ్యాన్ని ప్రారంభించారు రేషన్ దుకానాల్లో పేద ప్రజలకు సన్నం బియ్యం అందించడం హర్షనీయమని బాసర మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. సి ఎం రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని పేద ప్రజలు స్వాగతిస్తున్నారన్నారు. బాసర లోని చౌక ధరల దుకాణం 1%డ%2 లో స్థానిక తహసిల్దార్ పవన్ చంద్ర తో కలసి , మాజీ సర్పంచ్ దయాల లక్ష్మణ్ రావు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రారంభించారు. సీ ఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు..ఎ ఎం సి డైరెక్టర్ అల్జాపూర్ సుధాకర్, కాంగ్రెస్, బిసి నాయకులు జంగం రమేష్,బాల మల్కన్న, కాల్వ రాందాస్, నాయకులు , కృష్ణ,కన్నా, , ఇతర పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

### జిల్లాలో ఆర్భాటంగా ప్రారంభమైన

# సన్నబియ్యం పంపిణీ

మొదటి పేజీ తరువాయి...

తన హామీని నెరవేర్చే దిశగా స న్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టారు. తెలుగు ప్రజలకు కొ త్త సంవత్సరం కానుకగా ఉ గా ది నుంచి సన్న బియ్యం పం పి ణీకి శ్రీకారం చుట్టగా గ్రామీణ ప్రాంతాలలో స్థానిక సంస్థల ప్రతినిధులు లేకపోవడం వల్ల మండల తహసిల్దార్ లు, ఎం పీడీవోలు, కాంగ్రెస్ పార్టీ నా యకులు, ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్యేలు ఈ సన్న బియ్యం పంపిణీ కార్య క్రమాన్ని లాంచ నంగా ప్రారంభించారు. నియో జకవర్గ కేంద్రాలలో ఎమ్మెల్యేలు ఈ సన్న బియ్యం పంపిణీ కా ర్యక్రమాన్ని చేపట్టగా గ్రామీణ ప్రాంతాలలో మండల కేంద్రాల లో తహసిల్దార్లు స్థానిక ప్రజా ప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు ఈ సన్న బి య్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేసిన ఈ సన్న బియ్యం కు ప్రజల నుంచి మం చి స్పందన లభించింది. పేద ప్రజలు రేషన్ కార్డులు కలిగిన వారు రేషన్ షాపులకు పెద్ద ఎత్తున పరుగులు తీసి బారు లు తీరారు. సన్న బియ్యం ఇ స్తున్నారని తెలవగానే తండోప తండలుగా రేషన్ షాపులకు ప రుగులు తీశారు. గ్రామీణ ప్రాం తాలలో మంగళవారం ఈ రేష న్ బియ్యం సంబరాలు మిన్నం టాయి. కాంగ్రెస్ పార్టీ నాయ కులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. రేషన్ షాపు ల వద్ద గ్రామాలలో సీఎం రేవం త్ రెడ్డి ఫ్లెక్సీ లకు పాలాభిషేకం చేశారు. ఆదిలాబాద్ జిల్లా కేం ద్రంలో కలెక్టర్ రాజర్షి షా పలు షాపులకు వెళ్లి రేషన్ బియ్యం పేదలకు పంపిణీ చేశారు. నిర్మ ల్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, తదితర జిల్లా కేం ద్రాలలో సైతం కలెక్టర్ లు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టా రు. నియోజకవర్గ కేంద్రాలలో ఎమ్మెల్యేలు పాల్గొని ఈ సన్న బియ్యం పేదలకు పంపిణీ చేశా రు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని మిఠాయిలు తినిపిస్తూ సంబరాలు జరుపుకున్నారు. పేదల సంక్షేవ- ుమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళు తుందని పేర్కొన్నారు.

**ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో..సన్నబియ్యం పంపిణీ కార్యక్ర మాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

రాజర్షి షా జిల్లా కేంద్రంలోని పలు షాపులకు వెళ్లి పేదలకు పంపిణీ చేశారు.సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ను శాంతి నగర్ లోని 32 షాప్ నెంబర్ లో భాగ్యనగర్ లోని 36 షాప్ నెంబర్ లో మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అద నపు కలెక్టర్ శ్యామలాదేవి తో కలసి ప్రారంభించారు. ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రా రంభించి లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. జి ల్లాలో 18 మండలాల్లో 350 రేషన్ షాపులలో 3120 మెట్రి క్ టన్నుల సన్న బియ్యం పంపి ణీ చేయడం జరుగుతుందనీ, ఆన్ని మండలాల్లో మంగళ వా రం ప్రారంభించడం జరిగిందనీ ఆన్నారు.ఇది చరిత్రలో పేద వారి గుండెల్లో శాశ్వతంగా నిలి చిపోయే పథకమని



తెలిపారు. దొడ్డు బియ్యంకు బదులు సన్న బియ్యం ప్రతీ నెల రేషన్ షాపు ల్లో ఇవ్వడం జరుగుతుందని, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న ఉద్దేశంతో ముఖ్య మంత్రి ఈ పథకాన్ని అమలు చేయడం జ రిగిందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో రెవెన్యూ డివిజనల్ అ ధికారి వినోద్ కుమార్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ సుధా రాణి, ఎమ్మార్వో శ్రీనివాస్, డిటి ఎన్ఫోర్స్మెంట్ బాబూ సింగ్ రాథోడ్, అధికారులు, తదిత రులు పాల్గొన్నారు.

### విద్యాశాఖ అధికారిణి ప్రణిత

# ఘనంగా పదవీ విరమణ






మొదటి పేజీ తరువాయి...

అధికారిణి సునీ త, డీపీ ఆర్ఓ తిరుమల, ఐసి డిఎస్ అధికారిని మిల్కా, జిల్లాలోని ఎంఈఓలు, ప్రధా నోపాధ్యాయులు , వివిధ ఉ పాధ్యాయ సంఘాల నాయ కులు , ఉపాధ్యాయుని ఉపా ధ్యాయులు పాల్గొన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ రాజర్షి షా క్యాంప్ కార్యాల యంలో విద్యాశాఖ అధికారి ణి ప్రణితను శాలువాతో సన్మా నించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్ట ర్ శ్యామలాదేవి మాట్లాడుతూ ఉద్యోగ విరమణ ప్రతీ ఉద్యోగి కి తప్పనిసరి అని గత మూడు న్నర సంవత్సరాలుగా విద్యాశా ఖలో సేవలందించి అందరి మ న్ననలను పొందారని, వారి సే వలు చిరస్మరణీయం అని కొని యాడారు. అనంతరం సంబం ధిత అధికారులు, ఉపాధ్యా యు లు వారి అనుభవాలను పంచుకున్నారు.శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖ సం తోషాలతో గడపాలని ఆన్నా రు.

## వీర శైవ లింగాయత్ చిట్టెపు అధ్యక్షుడుని ఘనంగా సన్మానించిన మాజీ సర్పంచ్ లక్ష్మణరావు

**బాసర ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి)** బాసర మండల కేంద్రంలోని వీరశైవ లింగాయత్ చిట్టపు కార్యవర్గ అధ్యక్షున్ని మంగళవారం బాసర మాజీ సర్పంచ్ లక్ష్మణరావు ఘనంగా సన్మానించారు వీరికి దయల లక్ష్మణరావు వీరశైవ లింగయత్ సంఘంలో శాలువాతో సత్కరించి పూలమాలవేసి అభినందించారు వీరి వెంట ఏం సి డైరెక్టర్ సుధాకర్ రావు కిష్టా గౌడ్ మల్కన యాదవ్ కృష్ణ చిట్టెపు రామారావు పిలికండ్ల బాబురావు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి గ్యాస్ట్రో వైద్యుడు





**గ్యాస్ట్రో ఓపెనింగ్ ప్రారంభించి న డైరెక్టర్**

**అందుబాటులోకి వచ్చిన గ్యాస్ట్రో సేవలు**

**రిమ్స్ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను వినియోగించుకోవాలి**

**డైరెక్టర్ డాక్టర్ జై సింగ్ రాథోడ్**

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 1, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో గ్యాస్ట్రో ఎంట్రనాలజీ సేవలు ఇక అందుబాటులోకి వచ్చాయి. గ్యాస్ట్రో ఇంటర్నాల జీ వైద్యుడు నియామకం వల్ల ఇక ఆ సమస్య తీరిపోయింది. ఇంతకాలం గ్యాస్ట్రో లోజి వై ద్యుడు లేకపోవడం వల్ల అనేక మంది రోగులు తిరుగు ముఖం పట్టి ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్సలు చేయించు కున్నారు. మంగళవారం రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ జయసింగ్ రాథోడ్, రి మ్స్ ఆస్పత్రి సూపరింటెండెంట్ లు డాక్టర్ అశోక్, డాక్టర్ సత్య నారాయణ, ఆర్ఎంఓ డాక్టర్ చంపత్ రావు లు ప్రారంభించా రు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మె డికల్ సైన్స్ డైరెక్టర్ జయసింగ్ రాథోడ్ మాట్లాడుతూ రిమ్స్ ఆ స్పత్రిలో ఇప్పటివరకు మూడు రకాల వైద్య సేవలు అందుబా టులో ఉన్నాయని తెలిపారు. కొత్తగా మంగళవారం గ్యాస్ట్రో ఎంట్రనాలోజి సేవలు రీమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి అందుబాటులోకి తీసుకురావ డం జరిగిందని ఆయన పేర్కొ న్నారు. సూపర్ స్పెషాలిటీ ఆ స్పత్రిలో ఇప్పటివరకు న్యూరో సర్జరీ,యూరాలజీ, క్యాన్సర్ పిల్లల సర్జరీ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకు రావ డం జరిగిందని ఆయన పేర్కొ న్నారు. హైదరాబాద్ యవత్ మాల్ నాగపూర్ ఇతర ప్రాంతాలకు ప్రజలు వెళ్ళవలసిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో అన్ని రకాల పరికరాలతో పాటు పరీక్షలతో పాటు ఆపరేషన్లకు అవసరమయ్యే అన్ని రకాల మిషన్లు అందుబాటులో ఉన్నాయని డైరెక్టర్ తెలిపారు. ప్రతి మంగళవారం మరియు గురువారం రోజు గ్యాస్ట్రో కి సంబంధించిన వైద్యులు డాక్టర్ వివేక్ రాథోడ్ మంగళ మరియు గురువారలో అందుబాటులో ఉండి వైద్య సేవలు అందిస్తారని ఆయన తెలిపారు ఓపీ సేవలు అందుబాటులో ఉంటాయని ఆదిలాబాద్ జిల్లా ప్రజలు ఈ సేవలను వినియోగించుకోవాలని ఆయన తెలిపారు.

## డయల్ 100 సిబ్బంది వీలైనంత త్వరగా

# సంఘటన స్థలాలకు చేరుకోవాలి

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**

**పరిధిలో పెట్రోలింగ్, గస్తీ నిర్వ హిస్తూ అసాంఘిక కార్యక లా పాలను అరికట్టాలి**

**సంఘటన స్థలాలలో సమస్య తీవ్రతను ఉన్నతాధికారుల దృ ష్టికి తీసుకువెళ్లాలి**

**నీతి నిజాయితీతో విధులు ని ర్వర్తించి ప్రజలకు మంచి సేవ లను అందించాలి**





**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 1, (ప్రజా జ్యోతి)** బ్లూ కోర్ట్, డయల్ 100 సిబ్బం దితో జిల్లా పోలీసు అధికారు లతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎ స్ పాల్గొని సిబ్బందిని ఉద్దేశిం చి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డయల్ 100 కా ల్ వచ్చిన వెంటనే త్వరగా సం ఘటన స్థలాలకు చేరుకొని స మస్య పరిష్కరించే దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూ చించారు. ఎలాంటి సందర్భం లోనైనా పోలీసు యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉం టూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందనే నమ్మకం జిల్లా ప్రజలకు కలిగేలా విధులను ని ర్వర్తించాలని సూచించారు. నీ తి నిజాయితీతో విధుల నిర్వ ర్తించి జిల్లా పోలీసు యం త్రాం గానికి మరింత కీర్తి ప్రతిష్టలను చేకూర్చే విధంగా విధులు నిర్వ ర్తించాలన్నారు. బ్లూ కోర్ట్ సి బ్బంది తమకు కేటాయించిన పరిధిలో నిరంతరం గస్తీ నిర్వ హిస్తూ ఎలాంటి అసాంఘిక కా ర్యకలాపాలు మండల పరిధి లో నిర్వహించకుండా కట్టుదిట్ట మైన చర్యలు చేపట్టాలన్నారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్స్ సిబ్బంది విధులపై పర్యవేక్షిస్తూ క్రమబద్ధీ కరించాలని సూచించారు.జిల్లా వ్యాప్తంగా గల డయల్ 100 సి బ్బందిని మూడు కేటగిరీలుగా విభజించి విధులను కేటాయిం చడం జరుగుతుందని తెలిపా రు. ఎక్కువగా డయల్ హండ్రె డ్ వచ్చే వాటిలో ఎలాంటి స మస్యలు ఉన్నాయి అనేవి తె లుసుకొని విభజన ఉంటుంద ని స్పష్టం చేశారు. హైవేలలో బ్లూకోర్టు విధులు నిర్వహించే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. పా యింట్ బుక్కులను ఏర్పాటు చేసి వాటిని ప్రతిరోజు పర్యవే క్షించాలని తెలిపారు. అదేవి ధంగా పాత నేరస్తులను ఎప్ప టికప్పుడు పరిశీలిస్తూ ఉండా లన్నారు. ముఖ్యంగా బ్లూ కోర్ట్ మరియు డయల్ 100 సిబ్బం దికి బందోబస్తులు పిటిషన్ ఎం క్వైరీలు ఉండకుండా ఎస్ హెచ్ ఓ లు తగ చర్యలను చేపట్టాల న్నారు. రాత్రి పదిన్నర తర్వాత అనవసరంగా గుంపులు, గుం పులుగా తిరిగే వారిపై ప్రత్యే కంగా తనిఖీ నిర్వహించి అను మానస్పదంగా ఉండే వారి వేలి ముద్రలను సేకరించాలని సూ చించారు. డయల్ 100 కి ఫో న్ చేసే వారి సమాచారాన్ని గో ప్యంగా ఉంచాలని సిబ్బందికి పక్కాగా సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీలు పోతారం శ్రీనివాస్, సిహెచ్ నా గేందర్, సిఐలు భీమేష్, గుణ వంత రావు, పాండే రావు, సి బ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





**బోథ్, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి)** బోథ్ మండల కేంద్రంలో గల షాపు నం. 5 లో నిర్వహించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమ ప్రారంభోత్సవానికి మంగళవారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ముఖ్యఅతిథిగా హాజరయి ప్రారంభించారు. అనంతరం మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మహిళల వేలి ముద్ర తీసుకునే కార్యక్రమాన్ని ప్రారంభించారు. వీరి వెంట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పత్తి విత్తనాల ధరలను తగ్గించాలి

**ఆందోళనలో అన్నదాతలు**

**ఇప్పటికే సమస్యలతో సాగు**

**పంటలు పండక గిట్టుబాటు రాక అవస్థల్లో హాలికులు**

**కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన ధరలను ఉపసంహరించుకోవాలి**

**నేడు కష్టాలుగా మారుతున్న వ్యవసాయం**

**అన్నదాతల ఆవేదనను ప్రభుత్వం అర్థం చేసుకోవాలి**

**బోథ్ మాజీ ఆత్మ చైర్మన్ మల్లెపూల సుభాష్**

**బోథ్, ఏప్రిల్ 1 (ప్రజా జ్యోతి)** పెంచిన బీటీ–2 పత్తి విత్తనాల ధరను వెంటనే ఉపసంహరించుకోవాలి బోథ్ మాజీ ఆత్మ చైర్మన్. మల్లెపూల సుభాష్ మంగళవారం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2025 – 2 6 సంవత్సరం గాను ఒక ప్యాకెట్ పై 37 రూపాయలు పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని తెలిపారు. గత సంవత్సరం ఒక ప్యాకెట్ ధర 864 ఉండగా ఇప్పుడు పెంచిన 37 తో కలుపుకుంటే 901రూపాయి పెరిగే అవకాశం ఉన్నది.కావున రైతులకు భారం పడకుండా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచన చేసి పెరిగిన ధరలను వెంటనే ఉపసంహరించుకొని, రైతులకు న్యాయం చేయాల్సిందిగా టిఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ డైరెక్టర్ నారాయణ, సోషల్ మీడియా కన్వీనర్ భీంరావ్ పాటిల్, బీసీ సెల్ మండల అధ్యక్షులు బీమా. బుచ్చన్న, మాజీ సర్పంచ్ రాథోడ్ రామారావు, గంగయ్య ,రాము, కనుగుట గ్రామ కమిటీ అధ్యక్షుడు లక్ష్మణ్, అత్రం. భీంరావ్, పోశెట్టి, తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**
**తమ సంస్కృతి, సాంప్రదాయా లను కాపాడుకుంటూ ఉన్నతం గా ఎదగాలి**
**జాబ్ మేళాలు నిర్వహించి ఉ ద్యోగ అవకాశాలు కల్పిస్తాం**
**లైసెన్స్ మేళ, చట్టాలపై అవ గాహన కార్యక్రమాలు నిర్వ హించి చైతన్య పరుస్తాం**
**ఆదివాసీలతో ఆత్మీయ సమ్మే ళనం నిర్వహించిన జిల్లా ఎస్పీ**
**పాల్గొన్న తొమ్మిది తెగల ఆది వాసీ పెద్దలు, రాయి సెంటర్ పె ద్దలు, ఆదివాసి నాయకుల తో పోలీసుల ఆత్మీయ సమ్మేళనం**
**పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మాకు సహాయ సహకారాలు అంది స్తుంది ఆదివాసి నాయకులు**





**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 1, (ప్రజా జ్యోతి)** ఆదివాసీలను అన్ని రకాలుగా అభివృద్ధి చెందించాలనే లక్ష్యం తో జిల్లా పోలీసు యంత్రాంగం తరపున జిల్లా ఎస్పీ అఖిల్ మ హాజన్ ఐపిఎస్ మంగళవారం ఉట్నూర్ లో ఆదివాసులతో ఆ త్మీయ సమ్మేళనం అనే కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కా ర్యక్రమంలో ఆదివాసులకు సం బంధించిన తొమ్మిది తెగల నా యకులు, పెద్దలు, రాయి సెంట ర్ నిర్వాహకులు, నాయకులు ఈ ఆదివాసి ఆత్మీయ సమ్మేళ నంలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడు తూ గతంలో పనిచేసిన పోలీ సు ఉన్నతాధికారులందరూ ఆదిలాబాద్ జిల్లా యొక్క ప్రా ముఖ్యతను, విశిష్టతను తెలి యజేశారని తెలిపారు. ఆది వాసీల సంస్కృతి సాంప్ర దా యాలు ప్రత్యేక గుర్తింపుని కలిగి ఉన్నాయని, అవి తన కెంతో ఇష్టమని పేర్కొన్నారు. ఆదివాసి సంస్కృతి సాంప్రదా యాలను కాపాడుకుంటూ ప్ర జలు ఉన్నత లక్ష్యాలను సాధిం చాలని జిల్లా ఎస్పీ తెలిపారు. తమ 9 తెగల సంస్కృతి, సాం ప్రదాయాలను ప్రపంచవ్యాప్తం గా తెలియజేసే విధంగా ఎదగా లని కోరారు. ఆదివాసీ నాయ కులు తెలిపిన సమస్యలను త నకు సాధ్యమైనంత వరకు పరి ష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఆదివాసి యువత కు ఉద్యోగ అవకాశాలు కల్పిం చడానికి జాబ్ మేళా నిర్వహి స్తామని, ఉద్యోగాలు వచ్చిన యువత ఉద్యోగాలు చేసే వి ధంగా నాయకులు తల్లిదండ్రు ల ప్రోత్సహించాలని తెలిపా రు. చట్టాలపై అవగాహన క ల్పించేందుకు ప్రతి గ్రామాన జి ల్లా పోలీసు యంత్రాంగంతో పో లీసు మీకోసం కార్యక్రమాలను నిర్వహించి చైతన్య పరుస్తామ ని తెలిపారు. లైసెన్సు లేకుండా వాహనాలు నడపడం నేరంగా ఉన్నందున ప్రత్యేకంగా యువ తకు లైసెన్స్ మేళా కార్యక్రమా న్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆదివాసి నాయకు లు తెలియజేస్తూ జిల్లా పోలీ సు యంత్రాంగం తమకు ఎం తగానో సహాయ సహకారాలు అందిస్తుందని, తోడ్పాటను అందిస్తుందని, తెలపడం తన కెంతో అనందదాయకమని అ న్నారు. ఆదివాసులు గంజాయి మాదకద్రవ్యాల బారిన పడ కుండా దళారుల ద్వారా మోస పోకుండా ప్రత్యేక చర్యలు చేప డతామని హామీ ఇచ్చారు. ఆ దివాసి నాయకులు తెలిపిన సమస్యలను పరిష్కరించే దిశ గా కృషి చేస్తానని హామీ ఇచ్చా రు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ని పలువురు నాయకులు శా లువాతో సత్కరించడం జరి గింది, తదుపరి ఆదివాసీ నా యకులతో కలిసి సామూహి కంగా భోజన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ, పోలీసు అధికారు లు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎ ఎ స్పీ కాజల్ సింగ్ ఐపీఎస్, ఆది లాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రె డ్డి, తుడుం దెబ్బ రాష్ట్ర నాయ కుడు గోడం గణేష్, జిల్లా మేడి మెస్రం దుర్గు పటేల్,మెస్రం మ నోహర్, మెస్రం వెంకటరావు కె స్లాపూర్ ఆలయ పీఠాధిపతి ఆ దివాసి సార్ మేడిలు, పటేల్, 9 తేగల నాయకులు, పెద్దలు, ఉట్నూర్ సీఐ జి మొగిలి, జైన థ్ సిఐ డి సాయినాథ్, రూరల్ సీఐ కె ఫణిదర్, ఎస్సైలు మనో హర్, సునీల్ , సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

# బెట్టింగ్‌పై ఉక్కు పాదం

**బెట్టింగ్ యాప్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఇద్దరి పై బె ట్టింగ్ కేసు నమోదు**
**బెట్టింగ్, గేమింగ్‌కి అలవాటు పడి యువత ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు**
**బెట్టింగ్ నిర్వహించిన, పాల్పడి న, బెట్టింగ్ యాప్స్ తో ప్రోత్స హించిన వారిపై కఠిన చర్యలు**
**ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 1, (ప్రజా జ్యోతి)** యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, నిషేధిత ప్లే కార్డ్స్, గేమింగ్ యాప్‌లకు, ఐపి ఎల్ బెట్టింగ్ లకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఏ ర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. వివరాలలో %జతీ.చీశీ. 139/2025 ఖ/రావఱ. ూ% గేమింగ్ చట్టం యొక్క 9(1) సోమవారం నాడు 18.3 5 గంటలకు %×%(ఎస్. అశోక్) ఎ చ్ సి -2195, పిసి -3147 తో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుం డగా, ఆదిలాబాద్‌లోని డైట్ గ్రౌండ్‌లో కొందరు వ్యక్తులు ఆ న్‌లైన్ (క్రిస్ బెట్ 99 యాప్) ఐపిఎల్ బెట్టింగ్ ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అం దింది. వెంటనే తాను ఎచ్ సి %ం% పిసి తో కలిసి ఆదిలాబాద్ లో ని డైట్ కి పరుగెత్తగా, ఒకరు జోగు సాయికుమార్, %ూ/శీ%: పోచన్న, వయస్సు: 24 సంవ త్సరాలు, కులం: మున్నూరు కాపు, ఓసిసి: బైక్ మెకానిక్, %=/శీ%. కచ్చకంటి గ్రామం, ఆది లాబాద్. ఓపెన్ ప్లేస్ డైట్ గ్రౌండ్ ఏరియాలో 18.45 గంటలకు ఆన్‌లైన్ ద్వారా ఐపీఎల్ మ్యా చ్ బెట్టింగ్ నిర్వహిస్తుండగా రె డ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. విచారణలో వారు అని ఒప్పు కున్నాడు. షేక్ సజీద్ %ూ/శీ%: షేక్ హనీఫ్, వయస్సు: 24 సంవ త్సరాలు, కులం: ముస్లిం, ఓసి సి: బైక్ మెకానిక్, %=/శీ%. రామా యి విలేజ్, ఆదిలాబాద్ కమి షన్ నేరం చేసి తన నేరాన్ని అంగీకరించాడు. మొదటి ము ద్దాయి ఫోన్‌ను పరిశీలించగా, అతను ఆన్‌లైన్ బెట్టింగ్ క్రైస్ బెట్ 99 యాప్‌లో నమోదు చే సుకున్నట్లు %ూా%2 నుండి డబ్బు తీసుకుంటున్నట్లు కనుగొన బ డింది. ఈ మేరకు మంగళవా రం అతడిని అరెస్టు చేశారు. వెంటనే తాను ఏ1,ఏ 2 నింది తుల ఒప్పుకోవడం తో వాటిని స్వాధీనం చేసుకుని పంచ నా మా నిర్వహించి కేసు నమోదు చేసామని చెప్పారు. అనంత రం వీరి వద్దనుండి రెండు మొ బైల్ ఫోన్ లను స్వాధీనం చేసు కున్నారు.తక్కువ సమయంలో సులభంగా ఎక్కువ డబ్బులు సం పాదించవచ్చన్న భ్రమలో యువత, ప్రజలు విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమిం గ్ యాప్స్ లకు బానిసలుగా మారి, అప్పులపాలపై ప్రాణా లకు మీదకు తెచ్చుకుంటున్నా రని, ఆన్నారు. ఆన్లైన్ బెట్టింగ్, ప్లే కార్డ్, గేమ్స్ కట్టడికి జిల్లా పో లీస్ శాఖ ఆధునిక సాంకేతికత ను వినియోగించుకొని ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరి గిందని పేర్కొన్నారు. అలాగే ఐపిఎల్ క్రికెట్ బెట్టింగ్స్ వల్ల యువత ఆర్థికంగా దెబ్బతిని చివరికి సూసైడ్ చేసుకొని ప్రా ణాలు కోల్పోయే అవకాశం ఉందని, బెట్టింగ్ లకు యువత దూరంగా ఉండాలని తెలిపా రు. ఐపిఎల్ బెట్టింగ్ నిర్వహిం చే వారిపై పోలీస్ నిఘా ఏర్పా టు చేయడం జరిగిందని తెలి పారు. అలాగే ఇంట్లో తల్లిదం డ్రులు తమ పిల్లల పై ప్రవర్తన పై నిఘా పెట్టాలని, ప్రతి రోజూ పిల్లలు వారు చేస్తున్న పనుల గురించి ఆరా తీయాలని తెలి పారు. క్రికెట్ బెట్టింగ్, ప్లేయింగ్ కార్డ్స్, బెట్టింగ్ యాప్స్, అసాం ఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై బెట్టింగ్ ప్రోత్సహించిన, నిర్వహించిన, బెట్టింగ్ పాల్పడి న వారిపై కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యా ప్ ల నిర్వహకుల మార్గదర్శ కం లోనే బెట్టింగ్ లు ఆపరేట్ చేయబడతాయని, బెట్టింగ్ యాప్ లలో డబ్బులు పెట్టు బ డిగా పెట్టి ప్రాణాల మీదకు తె చ్చుకోవద్దనీ,ఎస్పీ సూచించా రు. బెట్టింగ్ యాప్ ల డౌన్ లో డ్ ద్వారా ప్రజల వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరా లు, సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్ళే అవకాశం ఉన్నదని పే ర్కొన్నారు. జిల్లా ప్రజలు, యు వత అప్రమత్తంగా ఉండి, బె ట్టింగ్ సంబంధిత సమాచా రా న్ని పోలీసులకు అందజేయాల ని, ఇన్ఫర్మేషన్ అందించిన వా రి వివరాలను గోప్యంగా ఉంచ డం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవ న్ రెడ్డి, పట్టణ సీఐ బి సునీల్ కుమార్, కరుణాకర్, ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొ న్నారు.